
# రోడ్లో దొంగలు - ఇంట్లో పోలీసులు

రాత్రిపూట బస్సు దొంగతనాలు తరచూ జరిగే మర్రిపాడు - డిసిపల్లి రూట్‌లో పోలీసుల గస్తీ అసలు లేకపోవడం వల్ల ఈమధ్య దొంగతనాలు ఎక్కువయ్యాయి. 28తేది రాత్రి 7.30 గంటల సమయంలో పొంగూరు కండ్రిగ వద్ద జరిగిన బస్సు దోపిడిలో ప్రయాణీకులకు రెండు లక్షల మేర తిరుక్షవరమయ్యింది. ఆత్మకూరు నుంచి

## భద్రతలేని ప్రయాణీకులు

సాయంత్రం 6గంటలకు మర్రిపాడు బయలు దేరిన బస్సులో ప్రయాణీకుల్లా ఐదుగురు ఆగంతకులెక్కి పొంగూరు వరకు టిక్కెట్లు తీసుకున్నారు. పొంగూరు కండ్రిగ సమీపంలో బస్సు ఆపమని చెప్పి ఐదుగురిలో ఒకరు డ్రైవర్, మరొకరు కండక్టర్ల వద్దకు వెళ్లి కత్తులు తీసి చూపి బస్సునాపమన్నారు. బస్సు ఆగగానే మిగతా ముగ్గురు కత్తులు తీసి ప్రయాణీకులను బెదిరించి వారిచేతుల్లోని ఉంగరాలు, వాచీలు, 30సవర్ల బంగారు వస్తువులు దోచుకున్నారు. దోపిడిని ఏడెనిమిది నిమిషాల్లో ఈ దుండగులు పూర్తిచేసినట్లు తెలిసింది. వెనువెంటనే ఆర్టీసి డ్రైవర్ బస్సును తీసుకొని మర్రిపాడు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ లేదని వున్న ముగ్గురు కానిస్టేబిళ్లు దోపిడికి గురైన ప్రయాణీకులపై నసుగుడు మొదలెట్టారు. ఈ విషయాన్ని సెట్‌లో ఆత్మకూరు సిఐ తారానాథ్‌కు తెలియ జేయడంతో, ఆయన ఇక్కడ కాపురమున్న ఎస్‌ఐతో కలిసి 12.30 గంటల సమయంలో మర్రిపాడు చేరుకొన్నారు. పోలీసులు దొంగతనం జరిగిందని ఫిర్యాదు అందిన వెంటనే ప్రతిస్పందించి గాలింపు చేపట్టి వుంటే ఈ దొంగలు దొరికిపోయేవారు. పోలీసులు మీనమేషాలు లెక్కబెట్టేసరికి, దొంగలు కాస్తా తీరిగ్గా పారిపోయే సమయం చిక్కింది. మర్రిపాడు స్టేషన్‌లో పనిచేసే

తొరవ 8వ పేజీలో



గూడూరు ధర్మరాజులస్వామి దేవస్థానం మైదానంలో నిర్మితమవుతున్న రైతుబజారు.

# ఎలెక్షన్‌కు - కనెక్షన్‌కు కొమ్మి "లింకు"

తన సిఫార్సు లేకుండా ఆత్మకూరు గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ (రీకో)లో ఎటువంటి పని చేయవద్దని ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఈ సంస్థ ఎమ్డీకి హుకుం జారీ చేసినట్లు తెలిసింది. తన లెటర్‌హెడ్‌పై వ్రాసి పంపిన పనులు చేసి మిగతావి తీసి ప్రక్కనపెట్ట మన్నారట. గ్రామాల్లో ట్రాన్స్‌ఫారాలు కాలిపోయినా, స్తంభాలు, కొత్త సర్వీసుల వంటివాటి కోసం వచ్చినా వారిని కూడా తన వద్దకే పంపమని కొమ్మి, ఎమ్డీకి గట్టిగా చెప్పారట. రీకో ఛైర్మన్ పందిళ్లపల్లి సుబ్బారెడ్డి అనుమసముద్రంపేట మండలంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తనకు సరిగ్గా సహకరించక పోవడం వల్ల 'కొమ్మి' రీకో అధికారికి ఈ విధమైన మౌఖిక ఆదేశాలిచ్చినట్లు ఆత్మకూరులో గుసగుసలు. చిన్న చిన్న పనుల కోసం రైతులు రీకో ఆఫీసుకు రావడం ఎమ్డీ చెప్పినట్లుగా ఎమ్మెల్యే కోసం వెతకడానికి సమయం సరిపోతుంది. కొమ్మి అత్తమీద కోపం దుత్తమీద చూపిస్తే ఎలా?

## చెరువును కబళించిన బడాచోర్!

గూడూరులో చెరువును తమ శక్తి మీద పలువురు ఆక్రమించుకొంటున్నారు. ఈ ఆక్రమణ పర్వం ఇదే విధంగా కొనసాగితే చెరువు ఆనవాళ్లే కనుగొనడం కష్టమయ్యేటట్లు వుంది. చెరువు ఆక్రమిస్తుంటే ఇరిగేషన్ అధికారులు ప్రేక్షకపాత్ర వహించడాన్ని రైతులు విమర్శిస్తున్నారు. సాగునీటి సంఘం చెరువు దురాక్రమణ విషయమై ఎన్నో సార్లు ఇరిగేషన్ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల అధికార తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ తన దామమరిది పేరుతో చెరువును

## జిల్లా వార్తలు

ఆనుకొనివున్న 10 అంకణాల పట్టాస్థలం కొని, 100 అంకణాల చెరువు స్థలాన్ని ఆక్రమించుకొన్నాడు. ఎమ్మార్వో కార్యాలయానికి శెలవు దినమైన ఆదివారం పూట బుల్‌డోజర్ పెట్టి ఈ స్థలాన్ని చదును చేసుకొన్నాడు. కాని ఇటు రెవిన్యూ అధికారులుకాని, అటు ఇరిగేషన్ అధికారులుగాని ఈ బడా భూకబ్జాదారుని అడ్డుకోలేక పోవడం శోచనీయం.

తొరవ 7వ పేజీలో

# స్మగ్లింగ్‌కు సిద్ధం - 30 లక్షల ఎర్రచందనం

రాపూరుకు సమీపంలోని మొక్కల బాట వద్ద స్మగ్లర్లు అక్రమంగా కొట్టిపెట్టిన 30లక్షల రూపాయలు విలువ చేసే ఎర్రచందనం దుంగలు రవాణాకు సిద్ధంగా వున్నాయి. అటవీశాఖ కాస్త శ్రద్ధ చూపిస్తే ఈ దుంగలను సులభంగానే స్వాధీనం చేసుకోవచ్చు. గత 15ఏళ్లుగా రాపూరు సమీపంలో వెలుగొండ అడవుల్లోంచి విలువైన ఎర్రచందనాన్ని యథేచ్ఛగా స్మగ్లర్లుకొట్టుకొని మద్రాస్, కలకత్తాకు దొంగ రవాణాచేస్తున్నారు. ఈ 15ఏళ్లలో 25కోట్ల రూపాయల విలువ చేసే ఎర్రచందనం ఈ విధంగా దొంగ రవాణా అయివుంటుందని అటవీశాఖాధికారులు లెక్కలు తేల్చారు. స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకొన్నది కోటి రూపాయల విలువ చేసే చందనపు దుంగలేనని అటవీశాఖాధికారులు ఒప్పుకోవడం శోచనీయం. తక్కువ పెట్టుబడితో

## అటవీశాఖాధికారులూ! పట్టుకోండిచూద్దాం!!

ఎక్కువ లాభం వచ్చే విషయంలో లాటరీ తర్వాత ఎర్రచందనం దొంగ రవాణాననే చెప్పుకోవాలి. 10వేలు ఖర్చు పెడితే ఒక లారీ నిండుగా ఎర్రచందనం దుంగలు వస్తాయి. వీటిని మద్రాస్, కలకత్తాలకు తరలిస్తే డిమాండ్‌ను బట్టి 3 లక్షల నుంచి 5లక్షల రూపాయల మేర ముట్టచెప్తారు. అటవీశాఖాధికారులకు లక్ష రూపాయల మేర లంచమిచ్చినా వచ్చే నష్టమేదీ లేదు. రాపూరులో అటవీశాఖ కార్యాలయం వుంటేనే ఆ శాఖ అధికారులు పనిచేసేది అంతంత మాత్రం. అటువంటిది నెల్లూరుకు స్క్వాడ్ రేంజ్ ఆఫీసును తరలించారు. ఈ తరలింపుకు స్మగ్లింగ్‌లో పాలుపంచుకొనేది అధికార తెలుగుదేశం పార్టీ నేతలు కావడం శోచనీయం. వెలుగొండ అడవుల్లో ఎర్రచందనపు చెట్టు ఒక్కటిగూడా లేకుండా పోయే వరకు ఈ స్మగ్లింగ్ ఆగేట్లు లేదు. *




ఏడవ వార్షికోత్సవము

సింహపురి ప్రజల ఆదరాభిమానాలతో పురోగమించి 8వ సంవత్సరములో అడుగిడుతున్న శుభసందర్భమున మా ఖాతాదారులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతాంజలులు

20%

స్పెషల్ డిస్కౌంట్

10.10.99 వరకు

గాంధీ జయంతి మరియు ఏడవ వార్షికోత్సవం సందర్భముగా అన్ని రకాల ఖాదీ, ప్యూర్‌శిల్క్ మరియు ఫర్నిషింగ్స్‌పై ప్రత్యేక తగ్గింపు

7వ వార్షికోత్సవము

శ్రీ

ఖాదీ టెక్స్‌టోరియం

ట్రంకురోడ్డు, ఏ.సి. సెంటర్, నెల్లూరు, ఫోన్ : 323709

Sri Sabapa Ads. Ph. 310853

